

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 15-07-2025 | సంపుటి - 24 | సంచిక - 73 | రూ : 4 | పేజీలు: 8


## కరోనా సమయంలో ఇక్కడి నుంచే
# వ్యాక్సిన్లను తయారు చేశాం





- జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు గుర్తింపు తెచ్చాయన్న ముఖ్యమంత్రి
- దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి
- ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి

2లో

## ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను
# కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- అమిత్ షాతో సమావేశం
- ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

2లో



## మహాలక్ష్మి పథకం కింద రూ. 2,500 జమ చేస్తారని.. పోస్టాఫీస్‌కు మహిళల క్యూ

2లో



## 'నైపుణ్యం పోర్టల్' ను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి

- యువత, పరిశ్రమలను అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'
- ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో నారా లోకేశ్ సమీక్ష
- ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో అవకాశాలు కల్పించాలని సూచన

యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 'నైపుణ్యం పోర్టల్' ను ఆగష్టు నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి

తరువాయి 2లో

## భూమికి శుభాంశు శుక్లా..
# స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ

### కాలిఫోర్నియా సముద్రంలో దిగిన వ్యోమనౌక

- స్వాగతించే వారిలో నేనూ చేరుతానని మోదీ ట్వీట్
- కోట్లాది మందికి శుభాంశు శుక్లా ప్రేరణను ఇచ్చారన్న మోదీ

యాక్సియం 4 మిషన్ విజయవంతం కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. అంతరిక్ష కేంద్రం నుంచి శుభాంశు శుక్లా సహా నలుగురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక కాలిఫోర్నియా సమీపంలోని సముద్రంలో దిగింది. ఈ సందర్భంగా మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను స్వాగతించే

తరువాయి 2లో





## అత్యంత ఖరీదైన నగరంగా
# సింగపూర్..

- టాప్ 10 నగరాలు ఇవే
- వరుసగా మూడోసారి ఈ ఘనత సాధించిన సింగపూర్
- హాంగ్‌కాంగ్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానంలోకి వచ్చిన లండన్
- టాప్ 10 ఖరీదైన నగరాల్లో షాంఘై, మొనాకో, న్యూయార్క్, ప్యారిస్

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్ నిలిచింది. జూలియస్ బేర్ వార్షిక నివేదిక ప్రకారం, వరుసగా మూడో సంవత్సరం సింగపూర్ ఈ ఘనతను

తరువాయి 2లో

## హిందీ మనం ఎందుకు నేర్చుకోవాలంటున్నారు...
# పీవీ 17 భాషలు నేర్చుకుని గొప్పవాడు కాలేదా? సీఎం




- ఢిల్లీలో పర్యటిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు
- పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమానికి హాజరు
- పీవీ చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని కితాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో జరిగిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'ది లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు' అనే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ, దేశానికి, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు పీవీ నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు. ఆయన దేశానికి అనేక రంగాల్లో సేవలు అందించిన గొప్ప నాయకుడని, ఆయన సేవలు మరువ లేనివని ముఖ్యమంత్రి అన్నారు.

తరువాయి 2లో



# భూమికి శుభాంశు శుక్లా.. స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ

(మొదటిపేజీ తరువాయి)

భారత ప్రజల్లో తాను కూడా ఒకడినని ఆయన పేర్కొన్నారు. శుభాంశు శుక్లా తన అంకితభావం, ధైర్యం, మార్గదర్శక స్ఫూర్తి ద్వారా కోట్లాది మందికి ప్రేరణ ఇచ్చారని ప్రశంసించారు. ఇది భారత మానవ సహిత అంతరిక్ష మిషన్ గగన్‌యాన్ దిశగా మరో ముందడుగు అని ఆయన అభివర్ణించారు.

# అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్..

(మొదటిపేజీ తరువాయి)

సొంతం చేసుకుంది. కనీసం 1 మిలియన్ డాలర్ల బ్యాంకు బ్యాలెన్స్ కలిగిన వ్యక్తులు కొనుగోలు చేస్తున్న వివిధ రకాల ఉత్పత్తులు, వారు అనుభవిస్తున్న లగ్జరీ ఆధారంగా వారి జీవన వ్యయాన్ని జూలియస్ బేర్ లైఫ్ స్టైల్ ఇండెక్స్ విశ్లేషించి ప్రపంచ ఖరీదైన నగరాల జాబితాను రూపొందించింది. ఈ ఏడాది ఫిబ్రవరి మార్చి మధ్య సేకరించిన డేటాను పరిగణనలోకి తీసుకున్నట్లు జూలియస్ బేర్ తెలిపింది. టాప్ 10 నగరాలను పరిశీలిస్తే, మొదటి స్థానంలో సింగపూర్ ఉండగా, ఆ తర్వాత వరుసగా లండన్, హాంగ్‌కాంగ్, షాంఘై, మొనాకో, జ్యూరిచ్, న్యూయార్క్, ప్యారిస్, సావో పౌలో, మిలాన్ నగరాలు ఉన్నాయి. గత సంవత్సరం రెండో స్థానంలో ఉన్న హాంగ్‌కాంగ్‌ను లండన్ వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంది. సింగపూర్ అత్యంత ఖరీదైన నగరంగా నిలవడానికి వివిధ కారణాలు ఉన్నాయని విశ్లేషించింది. సింగపూర్ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అందరికీ అనుకూలంగా ఉండటంతో పలువురు అంతర్జాతీయ వ్యాపారులు సింగపూర్ కేంద్రంగా తమ వ్యాపారాలను నిర్వహించేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో వెనక్కి వెళ్లిన వ్యాపారులను కూడా తిరిగి రప్పించేందుకు సింగపూర్ సంస్కరణలు చేపట్టింది. దీంతో అక్కడి జీవన వ్యయం ఒక్కసారిగా పెరిగింది. సింగపూర్ వాసులు ఎక్కువగా బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ప్రధానంగా ఈ అంశం సింగపూర్‌ను అత్యంత ఖరీదైన నగరంగా నిలిచేలా చేసింది. సింగపూర్ ప్రజలు ఆహారం, ఆరోగ్య ఉత్పత్తులు, విద్యపై ఎక్కువగా ఖర్చు చేస్తున్నట్లు నివేదిక పేర్కొంది.



# ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొంటున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. ఈ భేటీ సందర్భంగా, చంద్రబాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. పోలవరంబనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి చెప్పారు. గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినందుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.

## హిందీ మనం ఎందుకు నేర్చుకోవాలంటున్నారు...

# పీవీ 17 భాషలు నేర్చుకుని గొప్పవాడు కాలేదా? సీఎం

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ పీవీ నరసింహారావు ఎన్నో చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చారని చంద్రబాబు వెల్లడించారు. ఆర్థిక సంస్కరణలు అంటే ముందుగా గుర్తుకు వచ్చే పేరు పీవీ నరసింహారావుదేనని సీఎం స్పష్టం చేశారు. దేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అర్థం చేసుకున్న నాయకుల్లో పీవీ ఒకరని పేర్కొన్నారు. 1991లో భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో, సరైన విధానాలు లేక ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు, చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేసుకున్నారు. పీవీ నరసింహారావు తీసుకున్న చర్యల వల్లే దేశంలో ఐటీ విప్లవం ప్రారంభమైందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ప్రస్తుతం దేశం అనుభవిస్తోందని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఎవరూ మర్చిపోలేరని ఉద్ఘాటించారు. పీవీ 17 భాషల్లో అనర్గళంగా మాట్లాడేవారని, తద్వారా ఆయన విజ్ఞానం సంపాదించి గొప్పవాడయ్యారని, కానీ ఇప్పుడు కొందరు హిందీ నేర్చుకోవడం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారని చంద్రబాబు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# ‘నైపుణ్యం పోర్టల్’ ను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్ ను డిస్ట్రిక్ట ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 08632340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678 ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్ లాండ్ లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్‌టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లను తయారు చేశాం

జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు విశేషమైన గుర్తింపును తెచ్చిపెట్టాయని, ప్రపంచాన్ని కరోనా మహమ్మారి వణికించిన సంక్లిష్ట సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లను తయారు చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేటలోని జీనోమ్ వ్యాలీలో ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో ఉత్పత్తి అవుతున్న వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కరోనా సమయంలో ఇక్కడి నుంచి వ్యాక్సిన్లను తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జీనోమ్ వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందిందని అన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టం హైదరాబాదులో ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.

## మహాలక్ష్మి పథకం కింద

# రూ. 2,500 జమ చేస్తారని పోస్టాఫీస్‌కు మహిళల క్యూ

హన్మకొండ జిల్లాలో పోస్టాఫీసు వద్ద మహిళలు క్యూ కడుతున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500 పోస్టాఫీసు ఖాతాలో జమ చేస్తారంటూ జరిగిన ప్రచారం ఇందుకు కారణమైంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు మహాలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు నెలకు రూ. 2,500 అందిస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోయినా, పోస్టాఫీసులో ఖాతా ఉంటే రూ. 2,500 జమ చేస్తారని ప్రచారం జరగడంతో గత వారం రోజులుగా మహిళలు, వృద్ధులు, బాలింతలు పోస్టాఫీసులో ఖాతా తెరవడం కోసం బారులు తీరుతున్నారు. ఈ విషయంపై పోస్టాఫీసు అధికారులు స్పందిస్తూ, ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి అధికారిక సమాచారం అందలేదని తెలిపారు. పోస్టాఫీసు ఖాతా తెరవడం లాభదాయకమని, ఖాతా తెరవాలనుకునే వారికి అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం గురించి ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక సమాచారం లేదని వారు స్పష్టం చేశారు.

## కొత్త రకం రోబోలను

# తయారుచేసిన చైనా.. రైళ్లలో కూడా ప్రయాణిస్తాయి!

- * సరుకు రవాణా చేసేందుకు రోబోల వినియోగం
- * ఎలివేటర్లు ఎక్కడం, ప్లాట్‌ఫారమ్‌లపై నడిచేలా రోబోల అభివృద్ధి
- * సరుకు రవాణా ముఖచిత్రాన్ని మార్చివేసే టెక్నాలజీ

చైనాలోని షెన్‌జెన్ నగరంలో ఒక అద్భుతమైన మార్పు జరుగుతోంది. అక్కడ రైళ్లలో రోబోలను ఉపయోగిస్తున్నారు! ఈ రోబోలు రైళ్లలో ప్రయాణించి, 7ఎలెవెన్ దుకాణాలకు సరుకులను అందిస్తున్నాయి. ఇంతకుముందు ఈ పనిని మనుషులు చేసేవారు, అది కొంచెం కష్టంగా ఉండేది. ఇప్పుడు రోబోల రాకతో ఆ




సరుకు డెలివరీ సులువైంది.

**ఇవి తెలివైన రోబోలు**

ఈ రోబోలు దాదాపు ఒక మీటరు ఎత్తు ఉంటాయి. ఈ రోబోలు చాలా తెలివైనవి... ఎలివేటర్లు ఎక్కుతాయి, ప్లాట్ ఫారమ్‌లపై నడుస్తాయి, ఆఖరికి రైళ్లలో కూడా ప్రయాణిస్తాయి. ప్రజలు తక్కువగా ఉన్నప్పుడు, అంటే రద్దీ లేని వేళల్లో ఈ రోబోలు సరుకులను డెలివరీ చేస్తాయి. దుకాణాల సిబ్బంది ఇకపై సరుకులను మోసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఈ పనిని రోబోలు చూసుకుంటాయి.

**ఈ ప్రాజెక్ట్ విశేషాలు**

ఇప్పటివరకు ఇలాంటివి 41 రోబోలను ఉపయోగిస్తున్నారు. భవిష్యత్తులో షెన్‌జెన్ సబ్‌వే స్టేషన్‌లలో ఉన్న వందకు పైగా 7ఎలెవెన్ దుకాణాలకు ఇవే సరుకులను అందిస్తాయి. ఈ రోబోలకు ప్రత్యేక చక్రాలు ఉంటాయి, ఇవి లిఫ్టులలోకి, రైలు బోగీలలోకి వెళ్లడానికి వీలు కల్పిస్తాయి. ఈ రోబోలను చూసి ప్రయాణికులు కూడా ఆశ్చర్యపోతున్నారు. ఇది పట్టణాల్లో సరుకు రవాణాను పూర్తిగా మార్చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. చైనా ఈ సాంకేతికతతో ఒక అడుగు ముందుకేసిందని చెప్పొచ్చు!

# ఉద్యోగాలు వస్తాయి.. ఆందోళన వద్దు: మంత్రి శ్రీధర్ బాబు భరోసా

ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంతో పాటు మనం కూడా మారాలి. కాలం చెల్లిన జ్ఞానాన్ని విడిచిపెట్టి, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే సక్సెస్ మనల్ని వర్తిస్తుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ‘లెర్న్, అన్ లెర్న్, రీ లెర్న్’ అనేది ఇప్పుడు సక్సెస్‌కు ఫార్ములా అని వివరించారు. మంగళవారం మాసబ్ ట్యాంక్‌లోని తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాట) టాస్క్ ఫ్రీ ఆన్ లైన్ ఐటీ ట్రైనింగ్ సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఒకప్పటిలా చేతిలో డిగ్రీ ఉంటే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. 50 శాతం మంది గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్ లేవని నాస్కామ్ గుర్తించింది.




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో కనీస అవగాహన ఉండటం లేదని తేల్చింది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు కనుమరుగైపోతాయనే ఆందోళన వద్దు. 2025 నాటికి 8.5 కోట్ల ఉద్యోగాలు రోబోలు, ఏఐ వల్ల పోతే... కొత్తగా 9.7 కోట్ల ఉద్యోగాలు పుట్టుకొస్తాయని వరల్డ్ ఎకానమిక్ ఫోరం తేల్చిందని చెప్పారు. చేతిలో డిగ్రీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై పట్టు ఉంటేనే కొత్త ఉద్యోగాలను సాధించలేరు. క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, అడాప్టబిలిటీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ లాంటి స్కిల్స్ కూడా అవసరం. ఆ దిశగా విద్యార్థి దశ నుంచే కృషి చేయాలి అని సూచించారు. లక్ష్యం అంటూ లేని జీవితం చిరునామా లేని లెటర్ లాంటిది. విద్యార్థి దశలోనే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. ఆ దిశగా నిరంతరం పరిశ్రమించాలి. అపజయాలకు కుంగిపోవొద్దు. తప్పులను సరిదిద్దుకొని మరింత శ్రమించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుందని వివరించారు. ‘సాంప్రదాయబద్ధంగా కాకుండా వినూత్నంగా ఆలోచించండి. కొత్త ఆలోచనలకు మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం. స్కిల్ కేపిటల్ ఆఫ్ గ్లోబ్ గా తెలంగాణను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్ వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలి. సమాజం కోసం కూడా ఆలోచించాలి అని సూచించారు. మాట (మన అమెరికన్ తెలుగు అసోసియేషన్) చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట ప్రతినిధులు శ్రీనివాస్, ప్రదీప్, విజయ్ భాస్కర్, నగేష్, కళ్యాణి, డా.విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక

*** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. బోనాల పర్వదినం సందర్భంగా బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయాలకు గాను మంజూరైన రూ.30,61,000 లక్షలు మంజూరైన నిధులను చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు ఈఓ సత్యనారాయణ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ల తో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలన్నారు. అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని ,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేలా బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల ప్రజలు అంగరంగా వైభవంగ పండుగలు జరుపుకునేలా కృషి చేస్తున్నారన్నారు. అన్ని రంగాలలో తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని కొనియాడారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసి కన్నుల పండుగ వాతావరణం లో బోనాలు జరిగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామన్నారు. బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా చూడాలని అధికారులకు పీఎసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో ఘనంగా సీతల పండగ ఉత్సవాలు



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి: చెంగిచెర్ల బంజారా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శీతల పండుగ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ పాల్గొన్నారు...

## ప్రతిభా పురస్కార అవార్డు పొందిన సంపత్ రెడ్డి




మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి :చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీ నివాసి అయిన ఎం సంపత్ రెడ్డి (శిల్పం) ప్రతిభా పురస్కార్ అవార్డు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది

## సొంత నిధులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు



మేడిపల్లి, ప్రజా స్ఫూర్తి జూలై 15:పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ వెస్ట్ క్రాంతి కాలనీ పోచమ్మ దేవాలయ కమ్యూనిటీ హాల్ లో 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసి న వాటర్ ట్యాంక్ ని మంగళవారం కాలనీవాసులతో కలసి ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలొ కాలనీ అధ్యక్షా కార్యదర్శులు భక్తిశ్వర్,కళ్యాణ్,క్రిష్ణయ్య,నర్సింహులు,శివరాజు,మల్లారెడ్డి,విజయ్ నాయక్,తిరుమలేష్,శ్రీనివాస్,యాదగిరి,క్రిష్ణ స్వామి,పాండు,శ్రీనివాస్,క్రాంతి కాలనీ ప్రతినిధులు.మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగ్స్ కిట్లు పంపిణీ




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: తెలంగాణ కాలడి శ్రీ ఆదిశంకర మడం ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ ఉన్నికృష్ణన్ నంబూత్రిచే కాలడి శ్రీ ఆదిశంకర మడోం శ్రీ శంకర విద్యా నిధి పదాతి ద్వారా ముస్తాబాద్ మండలంలోని గ్రామాల పేద విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీపాద్ శర్మ, ప్రధాన పూజారి సతీష్ శర్మ, అయ్యప్ప ఆలయ వ్యవస్థాపకుడు రాజు గురుస్వామి, హనుమాన్ ఆలయ ప్రధాన పూజారి రాజేశ్వర శర్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి తదితరులున్నారు.



### కాంగ్రెస్ ప్రభుత్వంపై

## అబండాలు వేస్తూ బురదజల్లే ప్రయత్నం

*** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ అబండాలు వేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ గత పది సంవత్సరాలలో బీసీల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు సరికదా ఉన్న రిజర్వేషన్లను తగ్గించిన ఘనత మీదని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఏకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తమదని అన్నారు. ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే బాధ్యతతో రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణ పథకం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా మణులను కోటీశ్వరురాలను చేయడమే లక్ష్యంగా వారికి పెట్రోల్ బంకులను, బస్సులను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని, అలాంటి కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీపై అంబడాలు వేస్తూ బురదజల్లే ముందు బిఆర్ఎస్ ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చీకోడు, నామపూర్, మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, గన్నె భాను, దొనుకుల కొండయ్య, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్ల విజయ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎదునూరి భానుచందర్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, చంద్ర మౌళి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు 'నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు'

*** ఈ నెల 17న ఐఐటీ బాంబేలో అవార్డు అందుకోనున్న కలెక్టర్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం:భారత ప్రభుత్వం 2022 డిసెంబరు 28న జాతీయ జియోస్పేషియల్ పాలసీ 2022 ను ప్రవేశపెట్టింది. దీని ముఖ్య ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు జియోస్పేషియల్ సమాచారం అందుబాటులోకి తీసుకువచ్చి, ఆ ఆధారంగా ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించుకునే అవకాశాలను కల్పిస్తూ, జాతీయ అభివృద్ధి మరియు ఆర్థిక శ్రేయస్సుకు బలమైన జియోస్పేషియల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం. ఈ మేరకు భారతదేశంలో జిల్లా స్థాయిలో మొట్టమొదటిగా 'ఓపెన్ సోర్స్ జిఐఎస్ కోహార్ట్' ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ టెక్నాలజీని ప్రాక్టికల్‌గా వినియోగించినందుకుగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 'నేషనల్ జియో స్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు' లభించింది. ఏఐ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలిచిన విశిష్ట కృషికిగాను ఈ గౌరవం దక్కింది. జిల్లా యంత్రాంగానికి ప్రతినిధిగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈనెల 17న ఐఐటీ బాంబేలో జరుగనున్న 'ఓపెన్ సోర్స్ జిఐఎస్ డే' లో ఇస్రో మాజీ చైర్మన్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. గోదావరి వరదలపై ఫ్లడ్ ప్రిడిక్షన్ అనాలిసిస్ కోసం జిఐఎస్ ఆధారంగా పరిష్కారాలను అమలు చేయడానికి తొలిసారిగా ప్రయత్నాలు చేయడం, గ్రామీణ స్థాయిలో జిఐఎస్ స్కిల్లింగ్, సామర్థ్య నిర్మాణంలో ఉన్నత నమూన రూపొందించడం వలన కలెక్టర్ కు ఈ అవార్డు లభించింది. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం అభివృద్ధి దశలో కొనసాగుతోంది. ఇటువంటి జిఐఎస్ సాఫ్ట్‌వేర్ అందరికీ అందుబాటులో, గ్రామీణ ప్రాంతాలకు కూడా అందించటం ముఖ్యమైన మైలురాయిగా పేర్కొనవచ్చు. తదుపరి దశలో ప్రతిభావంతమైన విద్యార్థులను ఎంపిక చేసి, ఐఐటీ బాంబే ఫాసీ జిఐఎస్ సహకారంతో ఓపెన్



సోర్స్ జిఐఎస్ ఉపయోగించి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి భౌగోళిక సమాచారమును ఏ విధముగా ఉపయోగించాలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు రూపంలో నేర్పించడానికి ప్రణాళికలు రూపొందించనున్నారు. ఇలా మన జిల్లా అభివృద్ధి పథంలో ముందు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ఈ ప్రయత్నంలో కృషి చేసిన హెచ్‌పిహెచ్‌ఎఫ్ బృందానికి, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో నవనీత్ కి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు రావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం అని వెల్లడించారు. పాసీ (జీఐ), ఐఐటీ బాంబే, విద్యాశాఖ, భారత ప్రభుత్వం (ఎన్‌ఎంఈఐసీటీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02) కింద అవార్డు ప్రదానం చేయనున్నారు. జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి, 'నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022' మరియు 'ఇండియన్ స్పేస్ పాలసీ 2023' కు అనుగుణంగా ఈ అవార్డులు అందించబడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జియోస్పేషియల్ టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు లభించడం, జిల్లాకు గర్వకారణంగా పలువురు పేర్కొంటున్నారు.

## వస్త్రా దుకాణంలో లిఫ్ట్ ప్రమాదానికి గురైన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

*** యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : వస్త్రా దుకాణంలో లిఫ్ట్ ప్రమాదానికి గురైన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. బీరంగుడాలోని దుస్తుల దుకాణంలో ట్యాగులు తొలగించే పనికి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి నుండి వెళ్లిన 14 మంది వస్త్ర దుకాణంలో లిఫ్ట్ ప్రమాదానికి గురయ్యారు. దీంతో గాయపడిన వారు మెరిడియాన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మహిళలను యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారందరు ధైర్యంగా ఉండాలని అన్నారు. బాధితులకు వైద్యం అందిస్తున్న డాక్టర్ తో యువనేత మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. విషయాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ , ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ల దృష్టికి తీసుకువెళ్లామని, వారు కూడా హాస్పిటల్ డాక్టర్ , సి.ఐ లతో మాట్లాడుతూ బాధితుల పరిస్థితులను ఆరా తీస్తున్నారని తెలియచేసారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి

- **సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**
- **చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు వెంకటరమణ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులకు కృషి చేస్తానన్నారు. సిసి రోడ్డు నిర్మాణం పట్ల కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మోగుదాల రమేష్, బొంగు జంగయ్య, పాక చిరంజీవి, బత్తుల విప్లవ్, అన్నమోని గోవింద్, సందగళ్ళ సతీష్, బొడిగె బాలకృష్ణ, అంతటి బాలరాజు, ఊడుగు రమేష్, పస్తం గంగరాములు, వర్కాల కుమార్, చెవగొని వెంకటేశం, తొర్పునూరి రవి గౌడ్, ఆంజనేయులు చారి, గోపాల్, బాబు, నాగేష్, మల్లేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: గురుకులాలు, కస్తూర్బా గాంధీ, సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో శేఖర్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది లేకపోవడంతోనే గురుకులాలు సమస్యలకు నిలయాలుగా మారాయని పేర్కొన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని తుఫ్రాన్ పేట గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులంలో 5వ తరగతి బాలిక బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన నైట్ వాచ్మెన్ లేకనే, అభద్రత కారణంగానే జరిగిందని పేర్కొన్నారు. ఈ సంఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విన్నవించారు. వినతి పత్రం అందజేసిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖాయ్యూమ్, జిల్లా కమిటీ సభ్యుడు నత్తి నరేష్, నాయకులు బర్రె రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి

* **డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి**
* **నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను




ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో , వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు.వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు ,సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి , జిల్లాలోని సిఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మీర్పేట్ హెచ్.బీ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను కాపాడేందుకు ఎమ్మెల్యే, ఎంపీ తగిన చొరవ



ప్రజాస్ఫూర్తి , కాప్రా : మీర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని హెచ్.బీ కాలనీ డివిజన్ ప్రధాన రహదారిపై ఉన్న కమ్యూనిటీ హాల్‌ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వేలం వేయాలనే నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియను ముందుగానే గుర్తించిన కాలనీల సంక్షేమ సంఘాలు కెవియట్ పిటిషన్ వేచి నోటీసులు అందించినట్లు సమాచారం.ఈ సమస్యపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి తో కలసి సంబంధిత అధికారులను కలిశారు. కమ్యూనిటీ హాల్‌ను వేలం వేయకుండా నిలిపివేయాలని, స్థానికులకు ఉపయోగపడేలా కాపాడాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, హెచ్.బీ కాలనీ ఫేజ్ 1 మరియు ఫేజ్ 2 సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ఇది ప్రజలకు ఉపయోగపడే ఆస్తి. దీనిని కాపాడే దిశగా ఎమ్మెల్యే తో కలిసి అధికారులను, మంత్రులను కలిసీ. వేలం ప్రక్రియ నిలిపివేయడానికి అవసరమైనంతవరకూ సహకారం అందిస్తాను అని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు కమ్యూనిటీ హాల్‌ను రక్షించేందుకు నాయకులు తీసుకున్న చొరవను అభినందిస్తున్నారు.

## అనుపురం కాలనీలో వాహనాల తనిఖీలు

* **కుషాయిగూడ పోలీసులు కట్టుదిట్టంగా చర్యలు**




ప్రజాస్ఫూర్తి , కాప్రా : అనుమానాస్పద కార్యకలాపాల నిరోధానికి భాగంగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుపురం కాలనీలో సోమవారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలకు సీఐ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ సాయిలు సిబ్బందితో కలిసి నిర్వహించారు. అనుమానాస్పద వాహనాలు, నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు, పత్రాలు లేని వాహనాలపై కఠినంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. అనుమానాస్పద వ్యక్తులు, చట్ట విరుద్ధ కార్యకలాపాలను నిరోధించేందుకు ప్రతి ప్రాంతంలో ఇదే విధంగా ఆకస్మిక తనిఖీలు జరపబడతాయి అని చెప్పారు. వాహనదారులు తమ వాహనాల పత్రాలు సరైన విధంగా కలిగి ఉండాలని, చట్టాల్ని గౌరవించాలని పోలీసులు సూచించారు. కాలనీవాసులు పోలీసుల చర్యలను అభినందించారు.

## పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం, భద్రతే ముఖ్యం

* **రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం , భద్రతే ముఖ్యమని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి రక్షణ పరికరాల కిట్లను కార్పొరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డాక్టర్ కవిత, ఎస్ఎఫ్ఏ సత్యవతి, నందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కార్తిక్ గౌడ్, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలి

* **సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ డిమాండ్.**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కార్మికులకు ప్రతినెల ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలని భూక్యా రమేష్ డిమాండ్ చేశారు మంగళవారం సింగరేణి అడ్డాల మీద కార్మికులతో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రతినెల ఏడవ తారీఖు లోపే జీతాలు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యం ప్రతి కాంట్రాక్టర్ కి నిబంధనలు ప్రకారం చెప్పినప్పటికీ 20 నుంచి 25 తారీకు లోపు చెల్లిస్తున్నారని ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు అయ్యి నెలవారి కట్టుకునేటువంటి అప్పులు, ఈ ఎమ్మెలు , ఇంటి ఖర్చులు అనేక సమస్యలతో సతమాతమవుతున్న స్థితి ఉందన్నారు. ఆలస్యం కోసం కాంట్రాక్టర్లను కార్మికులు అడిగితే ఇష్టం వచ్చిన రీతిలో సమాధానం చెబుతున్నారన్నారు . వెంటనే అధికారులు స్పందించి ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఎన్నిసార్లు పదే పదే సింగరేణి అధికారులకు, డైరెక్టర్లకి, సీఎండికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ జీతాలు చెల్లింపు విషయంలో మార్పు రావడంలేదని భూక్య రమేష్ అన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గూగుల్ సక్రం ,భాస్కర్, రాజేష్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

### : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: యువత రక్తదానంను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని




అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ,మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు , కార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ గనీ ఓపెన్ కాస్ట్ లో సౌదా కంపెనీ కార్మిక వ్యతిరేక విధానాలు ఆందోళనకరం

* **ప్రాజెక్ట్ సెక్రటరీ ఐ ఎన్ టి యు సి జెట్టి మోహన్..**

భద్రాద్రి కొత్తగూడెం, ప్రజా స్ఫూర్తి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వెంకటేష్ ఓపెన్ కాస్ట్ గనిలో మట్టి తొలగింపు (ఓబీ) పనుల కోసం సింగరేణి సంస్థ టెండర్ ద్వారా పని అప్పగించింది. 2025 సంవత్సరానికి గాను ఈ టెండర్‌ను పొందిన సౌదా కంపెనీ గతంలో ఉన్న సాంప్రదాయాన్ని విస్మరించి, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని జెట్టి మోహన్ ఐ ఎన్ టి యు సి ప్రాజెక్ట్ సెక్రెటరీ ఆరోపిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఈ కంపెనీ ఒక ప్రైవేట్ ఏజెన్సీ మాదిరిగా వ్యవహరిస్తూ, ఉద్యోగ నియామకాల కోసం పత్రిక ప్రకటనల ద్వారా కొత్త దరఖాస్తుదారులను కోరుతోంది. ఇది స్థానిక ప్రభావిత గ్రామాల యువతకు తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా, గతంలో అదే ప్రాజెక్టులో పని చేసిన అనుభవజ్ఞులైన కార్మికులను పూర్తిగా విస్మరిస్తోంది.ఇదివరకు పనిచేసిన అన్ని కంపెనీలు స్థానికులను, ముఖ్యంగా గతంలో పనిచేసిన కార్మికులను మొదటగా నియమించేవి. అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలి. కానీ ప్రస్తుతం




సౌదా కంపెనీ తీసుకుంటున్న దిశ స్థానికులకు నష్టం కలిగించడమే కాకుండా, అన్యాయానికి తలదీలేలా ఉంది. అందుకే మా డిమాండ్ స్పష్టంగా ఇలా ఉంది:ప్రాజెక్టులో ముందుగా గతంలో పనిచేసిన కార్మికులందరినీ మొదటగా తిరిగి నియమించాలన్నారు. ఆ తర్వాత మాత్రమే కొత్త ఉద్యోగార్థులకు అవకాశం ఇవ్వాలన్నారు. స్థానిక ప్రభావిత గ్రామాల యువతకు న్యాయం జరగాలి.సింగరేణి సంస్థ మానవతా దృష్టికోణంతో ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఇస్లావత్ నాయక్



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఇస్లావత్ నాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్కిల్ లోని వివిధ విభాగాల అధికారులు ,సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ హెల్త్ అండ్ శానిటేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాఠశాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

- **కలెక్టర్‌కు పోతుగల్ గ్రామ ప్రజలు వినతి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు గ్రామ ప్రజలు, బాలికల తల్లిదండ్రులు మంగళవారం వినతి అందజేశారు. గత 3 సంవత్సరాల నుంచి కొన్ని కారణాల వల్ల పాఠశాల జీరో స్ట్రెంత్‌తో కొనసాగింది. కానీ ఈ విద్యా సంవత్సరం తిరిగి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అందరూ ఏక నిర్ణయంతో బాలికల ప్రత్యేక పాఠశాలను కొనసాగించాలనే ఉద్దేశ్యంతో 15 మంది బాలికలు, వారి తల్లిదండ్రులు ఈ పాఠశాలలో చేరుటకు సుముఖత వ్యక్తం చేసి, బాలికలను ప్రవేశం పొందారని, ఇంకా చేరేందుకు కూడా బాలికలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పాఠశాలలో చదివే బాలికల విద్యాభివృద్ధి దృష్ట్యా పాఠశాలకు కావాల్సిన భౌతిక వనరులు, ఉన్న ఉపాధ్యాయులతోపాటు అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు.

## క్రీడాకారుల ప్రోత్సాహంతోనే ప్రపంచ గుర్తింపు సాధ్యం

: **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ప్రజాస్ఫూర్తి , కాప్రా : క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే వారికి అవసరమైన మద్దతు, మౌలిక సదుపాయాలు లభించాల్సిన అవసరం ఉందని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.విక్టరీ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతిభకు మార్గదర్శకత్వం, సరైన వేదిక అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇటువంటి స్పోర్ట్స్ అకాడమీలు యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు.ప్రాంతీయ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలంటే, క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అవసరమని, ఈ దిశగా ప్రభుత్వం పటిష్టంగా అడుగులు వేస్తోందని ఆయన వివరించారు.ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకులు వెంకట రమణా రెడ్డి, చెక్క ప్రసాద్, కోనేరు భాస్కర్, వాసులను ఎమ్మెల్యే అభినందించారు. యువతకు ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది. భవిష్యత్తులో ఇక్కడి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన క్రీడాకారులు రావాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అబండాలు వేస్తూ బురదజల్లే ప్రయత్నం

*** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ అబండాలు వేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ గత పది సంవత్సరాలలో బీసీల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు సరికదా ఉన్న రిజర్వేషన్లను తగ్గించిన ఘనత మీదని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఏకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తమదని అన్నారు. ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే బాధ్యతతో రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణ పథకం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా మణులను కోటీశ్వరురాలను చేయడమే లక్ష్యంగా వారికి పెట్రోల్ బంకులను, బస్సులను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని, అలాంటి కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీపై అంబడాలు వేస్తూ బురదజల్లే ముందు బిఆర్ఎస్ ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చీకోడు, నామపూర్, మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, గన్నె భాను, దొనుకుల కొండయ్య, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్ల విజయ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎదునూరి భానుచందర్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, చంద్ర మౌళి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి అభివృద్ధికి నిధుల వరద

*** సీఎం రేవంత్ రెడ్డి చొరవతో రూ.4.21 కోట్ల మంజూరు**



ప్రజాస్ఫూర్తి , కాప్రా : కాప్రా సర్కిల్‌లోని చర్లపల్లి డివిజన్ అభివృద్ధి పనులకు భారీ నిధులు మంజూరయ్యాయి. మొత్తం రూ.4.21 కోట్ల అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృషి చేసి నిధులు మంజూరు చేయించారు. వివిధ కాలనీలకు కేటాయించిన నిధులు. చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు, మీనాక్షీనగర్, ఆఫీసర్స్ కాలనీ, నాగార్జుననగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.51 కోట్లు, ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.46 కోట్లు ఈ నిధుల మంజూరులో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మరియు పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృషి ఉంది. పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి అభివృద్ధి పనికి నిధుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర అమూల్యమైనది. వారి ప్రత్యేక చొరవతోనే అభివృద్ధి వేగంగా జరుగుతోంది అన్నారు.చర్లపల్లి డివిజన్‌కు మంజూరైన నిధులపై సంబంధిత ప్రొసిడింగ్ పత్రాలను కాలనీ వాసులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే
# తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

*** జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి**

మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి లోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్సీయల్ బాలుర స్కూల్, జూనియర్ కాలేజీలని సందర్శించి నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు యూనిఫామ్స్ ,నోట్ బుక్స్ అందరికీ వచ్చాయా, భోజనం బాగుంటుందా, చదువు ఎలా ఉంది అని విద్యార్థులతో ముచ్చటించారు, సబ్జెక్టులన్నీ అర్థమవుతున్నాయా, ఎవరెవరికి ఏ సబ్జెక్టు లు కష్టంగా ఉన్నాయా అలాగే ఎమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విధ్యార్ధులు వాటర్ ట్యాంక్ మరమ్మతుల వలన నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని, డోర్స్, ఫ్యాన్స్, భోజనం వంటి సమస్యలతో ఇబ్బందులు వస్తున్నాయని విద్యార్దులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. నీటి ట్యాంకును వెంటనే మరమ్మతులు చేపట్టాలని, భోజనం, టిఫిన్స్, తయారుచేసే సామాగ్రిని కోనుగోలుకు చర్యలు తీసుకోవాలని, డోర్లు, ఫ్యాన్లు తక్షణమే



రిపేర్లు చేయించి వాడకంలో తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వము నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్దులను భోజనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు కష్టంగా ఉన్న సబ్జెక్టుల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలని తెలిపారు. క్రీడలు కూడా నిర్వహించాలని ఆయన సూచించారు. వంటగదిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా పెట్టాలని దోమలు, ఈగలు రాకుండా శానిటేషన్ పక్కగా ఉండాలన్నారు. బియ్యం, కూరగాయలను బాగా కడగాలని..వంట తీరు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి రెడ్డి, హెడ్ మాస్టర్ తదితరులు.

## తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండిస్తూ రాచకొండ కమిషనరేట్‌లో బీసీ జెఏసి ఫిర్యాదు



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ బీసీ బిడ్డ, డైనమిక్ నాయకుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మీద జరగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు రాచకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో, డీసీపీ అడ్మిన్ శివకుమార్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆమె అనుచరులు మరియు దాడికి సహకరించిన మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. Q న్యూస్ ఆఫీసుపై కూడా దాడి జరిపినట్లు వారు ఆరోపించారు.బీసీ జెఏసి చైర్మన్ సుదగోని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ, ఇది కేవలం మల్లన్నపై దాడి కాదు, యావత్ తెలంగాణలోని రెండు కోట్ల బీసీలపై దాడి. నేడు రాష్ట్రంలో ఏదైనా ఉద్యమం లేస్తుంది అంటే, అది బీసీ ఉద్యమమే. అలాంటి ఉద్యమాన్ని అణిచివేయాలన్న దురుద్దేశంతోనే ఈ హత్యాయత్నం జరిగింది అని ఆరోపించారు.ఎన్ని దాడులు జరిగినా, ఎంత హింస కలిగించినా, రేపు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీలకు రాజ్యాధికారం తప్పదు అని హరిశంకర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జెఏసి రాష్ట్ర నాయకులు రజని కుమార్, సుదగోని సుదర్శన్ గౌడ్, సుతారపు రంగయ్య, పనగట్ల చక్రపాణి గౌడ్, తీన్మార్ మల్లన్న వ్యక్తిగత కార్యదర్శి ఎం.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





# ఎమరాల్డ్ ఎంతందమో!

ఆభరణాలంటే ఇష్టపడని అమ్మాయిలుంటారంటే అతిశయోక్తేనేమో! అందుకే, రోజుకో జ్యూయె లరీ ఫ్యాషన్ వారిని మెప్పించడానికి మార్కెట్‌లోకి వచ్చేస్తుంది. అయితే, ఈతరం మాత్రం ఎన్ని వెరైటీలొచ్చినా... ఇటు సంప్రదాయంగానూ, అటు ఫ్యూజన్ జ్యూయెలరీగానూ మెప్పించే రకాలకే తమ ఓటు అంటోంది. నవరత్నాల్లో ఒకటిగా, రాచరికానికి గుర్తుగా నిలిచే దీని ప్రత్యేకత గురించి... ఎంత చెప్పకొన్నా తక్కువే. వేల ఏళ్ల నుంచి విలువైన రత్నాలుగా పేరెన్నికగన్న వీటిని ఒకప్పుడు పాలకులు, ధనవంతులు మాత్రమే ధరించేవారట. అదృష్టం, ప్రేమ, సంపదలకు చిహ్నంగా భావించే ఎమరాల్డ్స్ ... తమకు అందాన్నీ తెచ్చిపెడతాయని ఈతరం అమ్మాయిలు నమ్ముతున్నారట. అందుకే, వీటిల్లో ఎన్నెన్నో రకాలొచ్చేశాయి. అలాగని పుత్తడితో జతకట్టో, ఏ ముత్యాల సరసనో, పసిడి చెక్కుళ్లలోనో కలిసిపోయో కనీ కనిపించనట్లు ఉండటం కాదు... పెద్దగానే ఆకట్టుకుంటున్నాయి. స్టేట్‌మెంట్ పీస్‌లుగా సందడి చేస్తున్నాయి. హారాలు, గొలుసులు, నెక్లెస్‌లు... ఏ రకమైనా సరే, చివరన నీటి బిందువుల్లా వేలాడుతూ మురిపిస్తున్నాయి. భలేగున్నాయి కదూ!











ఇప్పటికీ చిట్టి చిట్టి క్రోషే బూటీలు, మిటెన్లు, స్వెటర్ల వంటి వాటిని బుజ్జాయిలకు వేసి మురిసిపోతుంటారు చాలామంది అమ్మలు. ఆ తరవాత వాటిని అపురూపంగా దాచుకుంటారు కూడా. అంతలా మనతో అనుబంధాన్ని పెనవేసుకుంటాయివి. అందుకేనేమో... కాలం మారినా, అనేక రకాల గృహాలంకరణల రూపాల్లోకి మారి, ఇప్పటికీ ట్రెండీగా నిలుస్తున్నాయివి. అందమైన కర్టెన్లు, టేబుల్ రన్నర్లు, మ్యాట్‌లు, కోస్టర్లు... ఇలా ఒక్కటేమిటీ కాదేదీ 'క్రోషే' కళకు అనర్హం అన్నట్లుగా భిన్న రకాల్లో అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. సృజనాత్మకత, వ్యక్తిగత అభిరుచుల మేళవింపుతోపాటు.. ఆధునిక హంగులూ అద్దుతుండటంతో వీటికే ఓటేస్తున్నారు చాలామంది ఆడవాళ్లు. ఇంట్లో వాడే ప్రతి చిన్న వస్తువు ఉపయోగకరంగా ఉండటమేకాదు, అది నయనానందకరమైన భావననీ అందించాలనుకుంటున్నారు. కాబట్టే, ఆతరం, ఈతరం అనే తేడాలేకుండా ఏరికోరి 'క్రోషే'నే ఎంచుకుంటున్నారు. అందమైన డిజైన్లు ఉన్న వస్తువులు బోలెడు దొరకొచ్చు... కానీ, మనసు తెలుసుకుని మన కోసమే ప్రత్యేకంగా అల్లినట్లుండే వీటిని ప్రేమించనివారెవరు? రంగురంగులు

# అందమంతా 'అల్లిక' లోనే...



పూలు, లతలు, సున్నితమైన అల్లకం... ఎవరినైనా మంత్రముగ్ధుల్ని చేయాల్సిందే.... ఏ ఆధునిక యంత్రాలకూ అందని ఆ క్లిష్టమైన అల్లికలోని సృజనాత్మకత ముచ్చటగొల్పాల్సిందే. అందుకే, అల్లిన వస్తువులు ఒకటో, రెండో ఉండటం కాదు, సాధ్యమైనన్ని రూపాల్లో డెకార్‌లో భాగం అయ్యేలా చూసుకుంటున్నారు. మనమూ ప్రయత్నిద్దామా ఈ కొత్త ట్రెండ్‌ని...

# 'ఆ జిల్లాలో అద్భుతమైన వనరులు ఉన్నాయి'.. మంత్రి నాదెండ్ల కీలక వ్యాఖ్యలు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలు చేపడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇవాళ (మంగళవారం) మంత్రి నాదెండ్ల ఏలూరు కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర2047 ప్రణాళికలో భాగంగా నియోజకవర్గ స్థాయి



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధేలక్ష్యంగా ముందుకెళ్తుందని తెలిపారు. ఈ క్రమంలో పోలవరం, కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముందన్నారు. జిల్లాల్లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏలూరు జిల్లాలో అద్భుతమైన వనరులు ఉన్నాయని మౌలిక వసతుల అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బీ శాఖ నుంచి నిధులు తీసుకొచ్చి రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పులపాలైందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే పలు హామీలను ప్రభుత్వం అమలు చేసిందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.

## ఎన్‌సీఎల్‌టీలో జగన్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వు

హైదరాబాద్: నగరంలోని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో మాజీ సీఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును ఎన్‌సీఎల్‌టీ రిజర్వు చేసింది. తన సోదరి షర్మిల, తల్లి విజయమ్మ అక్రమంగా షేర్లను బదిలీ చేశారంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ బదలాయింపును రద్దు చేయాలని ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ముందస్తు ఒప్పందం మేరకే షేర్ల బదిలీ జరిగిందని షర్మిల, విజయమ్మ తరఫు న్యాయవాది వాదించారు. ఇరుపక్షాల వాదనలు ముగించిన ఎన్‌సీఎల్‌టీ.. తీర్పును రిజర్వు చేసింది.



## 'జగన్‌వి పరామర్శలా.. దండయాత్రలా'.. మంత్రి ఫైర్

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వైద్య రంగంలో పలు సంస్కరణలు తీసుకొచ్చిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని మంత్రి అన్నారు. ఈ రోజు(మంగళవారం) విశాఖపట్నం మెంటల్ హాస్పిటల్‌లోని ఏకడమిక్ బ్లాక్‌ను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 2 వందల కోట్లు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్న గత జగన్ ప్రభుత్వంలో కేవలం





రూ.38 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని చెప్పుకొచ్చారు. వైసీపీ అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఇటీవల మాజీ సీఎం జగన్ పర్యటనలో చోటుచేసుకున్న ఘటనలు దారుణం అన్నారు. ఈ తరుణంలో వేల మందితో పరామర్శలకు వెళ్లడం ఎక్కడ చూడలేదని మంత్రి ఎద్దేవా చేశారు. పరామర్శల పేరుతో దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్‌వి పరామర్శలా.. దండయాత్రలా? అని మంత్రి సత్యకుమార్ ప్రశ్నించారు.




## ఏపీ లిక్కర్ స్కామ్ కేసు.. నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో 11 మంది నిందితుల జ్యుడీషియల్ రిమాండ్ ముగియనుం డటంతో.. వారిని సిట్ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ గడువును పెంచాలని కోరారు. సిట్ అభ్యర్థనతో ఏకీభవించిన కోర్టు 11 మంది నిందితుల రిమాండ్ ను ఈ నెల 23 వరకూ పొడిగించింది. రాజ్ కెసిరెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి, ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ, బూనేటి చాణక్య, సజ్జల శ్రీధర్ రెడ్డి, రాజ్ కెసిరెడ్డి పీఏ, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డిలు ఈ స్కామ్ లో నిందితులుగా ఉన్నారు.

## విశాఖ రుషికొండ బీచ్ సుందరీకరణ పై మంత్రి దుర్గేష్ స్పెషల్ ఫోకస్

రాష్ట్రంలో ప్రతిష్టాత్మక బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన విశాఖపట్నంలోని రుషికొండ బీచ్ పై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టి సారించారు. కలకాలం బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఇవే గాక రాష్ట్రంలో మరిన్ని బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వచ్చేందుకు ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ బీచ్ క్లీన్‌గా ఉండేలా మంత్రి దుర్గేష్ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పర్యాటకులు అధికంగా వచ్చే ఆర్ కే బీచ్ లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత, భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై స్థానిక అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేస్తున్నారు.



బీచ్‌లో సుందరీకరణకు పెద్దపీట వేయాలని ఇప్పటికే పర్యాటక శాఖ తరపున రూ.24 లక్షలు కేటాయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ క్షేత్రస్థాయి సందర్శన కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. బీచ్ తీర ప్రాంతంలో తరుచూ సముద్రపు వ్యర్థాలు, మురుగు సముద్రంలో కలవకుండా నాలా అవుట్ ఫాల్స్ ను గుర్తించి తొలగింపుకు తగు చర్యలు తీసుకునేందుకు కమిటీ పనిచేస్తోంది. పర్యాటకులు కేవలం బీచ్‌ల సందర్శనకే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాలను సందర్శించేలా టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరగడం విశేషం. ఈ విషయంలో పర్యాటక శాఖతో పాటు వివిధ శాఖల అధికారుల కృషి ప్రశంసనీయం. ప్రతిష్టాత్మక బీచ్ పై కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ రాష్ట్ర ఖ్యాతిని పాడు చేస్తున్నారని మంత్రి దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొందరు పాత ఫోటోలు జత చేసి బీచ్ లో పరిశుభ్రత లోపించిందన్న సందేశాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఇది ఎంత మాత్రం సరికాదని తెలిపారు.

## 'గ్రామాల విలీనం లేకుండానే మున్సిపల్ ఎన్నికలు'.. మంత్రి క్లారిటీ!

ఏపీ లోని ఆ జిల్లాలో జరగనున్న మున్సి పల్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఇవాళ (మంగళవారం) మంత్రి పొంగూరు నారాయణ తాడేపల్లిగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల పై స్పష్టత ఇచ్చారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం మున్సిపాలిటీలకు త్వరలో ఎన్నికలు జరగను న్నాయని మంత్రి తెలిపారు. అయితే.. గ్రామాల విలీనం లేకుండానే మున్సిపల్ ఎన్నికలకు వెళతాం అని మంత్రి నారాయణ



స్పష్టం చేశారు.

## తిరుమల భక్తులకు అలర్ట్.. అక్టోబర్ దర్శన కోటా విడుదల.. పూర్తి వివరాలివే!

తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు. ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తిరుమల కొండకు చేరుకుని భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటారు. ఈ క్రమంలో అక్టోబర్ నెలకు సంబంధించిన టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల గదులు కోటా వివరాలు ప్రకటించింది. ఈ క్రమంలో అక్టోబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన అక్టోబర్ నెల కోటాను జూలై 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూలై 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు జూలై 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.

**22న ఆర్జిత సేవా టికెట్ల విడుదల..**

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, వార్షిక పుష్పయాగం టికెట్లను జూలై 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.

**22న వర్చువల్ సేవల కోటా విడుదల..**

వర్చువల్ సేవలు, వాటి దర్శనం స్లాట్లకు సంబంధించిన కోటాను జూలై 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**23న అంగప్రదక్షిణం టోకెన్లు..**

అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూలై 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా..**

శ్రీవాణి ట్రస్టు టికెట్లు ఆన్ లైన్ కోటాను జూలై 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.

**వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా..**

వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జూలై 23న మధ్యాహ్నం



3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జూలై 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

* **తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల..**

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను జూలై 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## ఆ విద్యార్థుల కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం : ఏపీ సర్కార్

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనారోగ్య కారణాలతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఏపీ మంత్రి డోలాబాల వీరాంజనేయస్వామి మీడియాకు తెలియజేశారు. నేడు సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై అధికారులతో మంత్రి వీరాంజనేయస్వామి సమావేశం నిర్వహించారు. హాస్టళ్లలో ప్రవేశాలు, విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం, భద్రత, అట్రాసిటీ బాధితులకు పరిహారం, పీఎం ఆదర్శ్ గ్రామ్ యోజన తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ఏదేని అనారోగ్య కారణాలతో మరణించిన గురుకుల, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. గురుకులాల్లో, సంక్షేమ పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ముందే అందజేయాలని సూచించారు. విద్యార్థులు విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్.. రూ.50 లక్షల విలువైన దుంగలు స్వాధీనం

నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అటవీ ప్రాంతంలో అక్రమ రవాణాకు అనుకూలంగా రీఫర్లు, పలకలుగా మార్చిన ఎర్రచందనం, ఇంకా దూలాలు, దుంగలు కలిపి 192 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో వారు ఉపయోగించిన కారు, మోటారు సైకిల్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్, స్థానిక ఎఫ్ బీఓ ఐ జనార్ధన్ తో కలిసి సోమవారం నుంచి నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున వీరు కలువాయి




ఫారెస్ట్ బీటు పరిధి చేరుకోగా, అక్కడ ఒక కారు, ఒక మోటారు సైకిల్ తో కొంతమంది గుమికూడి కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే లోపు పారిపోసాగారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు నలుగురిని పట్టుకున్నారు. వారిలో ఇద్దరిని తమిళనాడు వాసులు, మరో ఇద్దరిని నెల్లూరు జిల్లా వాసులుగా గుర్తించారు. కారులో లోడ్ చేసిన ఎర్రచందనంతో పాటు సమీపంలో దాచి ఉంచిన వాటితో సహా 192 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

## ఏబీవీపై తదుపరి చర్యలను ఉపసంహరించిన రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి: విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై తదుపరి చర్యలను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఏసీబీ కేసులకు సంబంధించి తదుపరి చర్యలను ఉపసంహరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏబీవీపై గత ప్రభుత్వం నమోదు చేసిన కేసులు, ఛార్జిషీట్లను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంటెలిజెన్స్ డీజీగా ఉన్నసమయంలో ఏబీవీపై వైకాపా ప్రభుత్వం పలు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే.



# నాలుగు రోజుల నష్టాలకు బ్రేక్..

## 317 పాయింట్లు సెన్సెక్స్ జంప్..!



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్‌లో నాలుగు రోజుల తర్వాత మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. జూన్ నెలలో భారత దేశ ద్రవ్యోల్బణం 77 నెలల కనిష్ట స్థాయి 2.1శాతానికి తగ్గింది. ఈ క్రమంలో మార్కెట్‌లో అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,233.16 ఫ్లాట్‌గా మొదలైంది. ఈ తర్వాత కోలుకొని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 82,221.74 పాయింట్ల కనిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,743.62 పాయింట్లకు చేరింది. చివరకు సెన్సెక్స్ 317.45 పాయింట్లు పెరిగి 82,570.91 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 113.50 పాయింట్లు పెరిగి 25,195.80 వద్ద ముగిసింది. అన్ని రంగాల సూచీలు ఫార్మా, ఆటో, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ 0.5-1 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం పెరిగాయి. హీరో మోటోకార్ప్, సన్ ఫార్మా, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, శ్రీరామ్ ఫైనాన్స్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను నమోదు చేశాయి.

హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎటర్నల్, టాటా స్టీల్ నష్టపోయాయి. విస్తరణ ప్రణాళిక నేపథ్యంలో హీరో మోటోకార్ప్ షేర్లు 5 శాతం పెరిగాయి. ర్యాలీస్ ఇండియా షేర్లు 52 వారాల గరిష్టాన్ని తాకాయి. క్యూ 1లో లాభం దాదాపు రెట్టింపు అయిన విషయం తెలిసిందే. తేజస్ నెట్‌వర్క్ షేర్లు క్యూ 1లో నష్టాల నేపథ్యంలో షేర్లు 6 శాతం పడిపోయాయి. యూఎస్ పేటెంట్ సెటిల్‌మెంట్ లెక్సెల్వి ప్రారంభానికి మార్గం సుగమం కావడంతో సన్ ఫార్మా షేర్లు దాదాపు 3శాతం పెరిగాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వే నుంచి ఆర్డర్లతో రైల్‌టెల్ కార్పొరేషన్ షేర్లు 2 శాతం పెరిగాయి. టాటా టెక్నాలజీస్ షేర్లు జూన్ త్రైమాసికంలో నికర లాభం 5శాతం పెరగడంతో షేర్లు 2 శాతం పెరిగాయి. బీఎస్ఈలో 140 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి. ఇందులో ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్, నిప్పాన్ లైఫ్, హెచ్‌డీఎఫ్ ఏఎంసీ, గాడ్‌ఫ్రే ఫిలిప్స్, జిల్లెట్ ఇండియా, యూటీఐ ఏఎంసీ, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్, అనుపమ్ రసాయనన్, లారస్ ల్యాబ్స్, ఈఐడీ ప్యారీ, గ్లోబల్ హెల్త్, సియట్, జేఎం ఫైనాన్షియల్ ఉన్నాయి.

# త్వరలో కొత్త సపోర్ట్ చాట్ ఫీచర్‌ను తీసుకురానున్న వాట్సాప్..!



**న్యూఢిల్లీ:** ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ సపోర్ట్ చాట్ కోసం మొదట వాట్సాప్ సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో హెల్ప్ బటన్‌పై క్లిక్ చేయాలి. అందులో హెల్ప్‌సెంటర్ బటన్‌పై క్లిక్ చేస్తే కాంటాక్ట్ అస్‌పై క్లిక్ చేసి యాక్సెస్ చేయొచ్చు. దాంతో యూజర్లు అధికారిక వాట్సాప్ సపోర్ట్ ఖాతా అని సూచించే మెటా వేరిఫైడ్ బ్లూ టిక్‌తో కొత్త చాట్ విండో ఓపెన్ అవుతుంది.

ఈ చాట్‌లో యూజర్లు అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇస్తుంది. ఈ సమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే జనరేట్ చేస్తుంది. అయితే, ఈ సమాధానాల్లో కొన్ని తప్పు, లేదా అనుచిత సమాచారం ఉండవచ్చని నోటిఫికేషన్ వస్తుంది. ప్రతి సమాధానం కిందట ఇండికేటర్, టైమ్‌స్టాంప్ సైతం ఉంటుంది. వినియోగదారులు తమ సమస్యలను నేరుగా టెక్స్ట్ ద్వారా, స్క్రీన్‌షాట్స్‌ల ద్వారా పంచుకోవచ్చు. రెస్పాన్స్ సైతం వేగంగా ఉంటుంది. ప్రతి చాట్‌కు ఒక సపోర్ట్ టికెట్ నెంబరు కూడా ఇస్తారు. ఈ ఫీచర్ తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. వినియోగదారుడు మానవ సహాయం కోరితే.. సహాయక సిబ్బంది జోక్యం చేసుకుంటారని పేర్కొంటూ యూజర్లకు ఓ ఆటోమేటెడ్ సందేశం కనిపిస్తుంది.

# ఎక్స్ సేవల్లో మళ్లీ అంతరాయం..

## ప్రపంచ వ్యాప్తంగా లాగిన్‌లో సమస్యలు




**న్యూఢిల్లీ:** అమెరికన్ టైకూన్, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఆధీనంలోని ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్ (ఎక్స్) ఇటీవలే మాటిమాటికీ సతాయిస్తోంది. ఏదో ఒక సమస్యతో యూజర్లను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇటీవలే ట్విట్టర్ సేవల్లో అంతరాయం ఏర్పడటం.. లాగిన్ కాకపోవడం, ట్వీట్స్ మాయం కావడం వంటి సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఎక్స్‌లో ఇలాంటి సమస్యే తలెత్తింది.

సాంకేతిక సమస్యల కారణంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా 'ఎక్స్' సర్వర్ డౌన్ అయ్యింది. ఎక్స్ అకౌంట్ లాగిన్ అవ్వట్లేదు. యూజర్‌నేమ్ ఎంటర్ చేసి నెక్ట్స్ ఆప్షన్‌పై క్లిక్ చేయగానే ఎర్రర్ అని చూపిస్తోంది ఈ విషయాన్ని డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ కూడా ధృవీకరించింది. భారత్‌లో ఇవాళ ఉదయం 8 గంటల నుంచే ఈ సమస్య తలెత్తినట్లు డౌన్ డిటెక్టర్ వెల్లడించింది. దీంతో యూజర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. దాదాపు 76 శాతం మంది వినియోగదారులు లాగిన్ అవ్వడంలో సమస్యలను ఎదుర్కొంటుండగా.. 24 శాతం మంది వెబ్‌సైట్‌తో సమస్యలను ఎదుర్కొంటున్నట్లు డౌన్‌డిటెక్టర్ నివేదించింది.



# మళ్లీ టాప్-10లో లేడీ సెహ్వాగ్

## తెలుగమ్మాయికి కెరీర్ బెస్ట్ ర్యాంక్..!

న్యూఢిల్లీ: పునరామనంలో ఒత్తిడి అనేదే లేకుండా చెలరేగి ఆడుతున్న భారత ఓపెనర్ షఫాలీ వర్మ ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చింది.

మునపటి ఫామ్‌తో బౌలర్లను వణికించిన ఈ లేడీ సెహ్వాగ్ ఐసీసీ మహిళల ర్యాంకింగ్స్‌లో మళ్లీ టాప్-10లో నిలిచింది. ఇంగ్లండ్‌తో జరిగిన పొట్టి సిరీస్‌లో పరుగుల వరద పారించిన షఫాలీ టీ20 బ్యాటర్లలో తొమ్మిదో స్థానం దక్కించుకుంది. తొలి సిరీస్‌లోనే అద్భుతంగా రాణించిన తెలుగమ్మాయి శ్రీ చరణి ఏకంగా టాప్ టెన్‌లో నిలవడం విశేషం. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్న ఈ స్పిన్ కెరటం ఆరో ర్యాంక్ కైవసం చేసుకుంది.

భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన మూడో ప్లేస్‌లో కొనసాగుతుండగా.. రెండు స్థానాల్ని కోల్పోయిన మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 14వ ర్యాంక్ సాధించింది. ఇంగ్లండ్ చరిత్రాత్మక పొట్టి సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన రాధా యాదవ్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో 5 వ స్థానంలో నిలిచింది. పేసర్ అరుంధతీ




రెడ్డి నాలుగు స్థానాలు మెరుగుపరచుకొని 36వ ర్యాంక్ సొంతం చేసుకుంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు మాత్రం షాక్ తగిలింది. టాప్ 2లో ఉన్న ఆమె మూడో స్థానానికి పడిపోయింది.

మహిళా బ్యాటర్ల టాప్ -5 ర్యాంకింగ్స్ : బేత్ మూనీ (ఆస్ట్రేలియా), హేలీ మాథ్యూస్(వెస్టిండీస్), స్మృతి మంధానా(భారత్), తహ్లియా మెక్‌గ్రాత్(ఆస్ట్రేలియా), లారా వొల్వార్డ్త్(దక్షిణాఫ్రికా).

మహిళా బౌలర్ల టాప్ -5 ర్యాంకింగ్స్ : సదియా ఇక్బాల్(పాకిస్థాన్), అనబెల్ సథర్‌లాండ్(ఆస్ట్రేలియా), దీప్తి శర్మ(భారత్), సోఫీ ఎకిల్‌స్టోన్(ఇంగ్లండ్), లారెన్ బెల్(ఇంగ్లండ్).

మహిళా ఆల్‌రౌండర్ల టాప్ -5 ర్యాంకింగ్స్ : హేలీ మాథ్యూస్(వెస్టిండీస్), అమేలి కేర్(న్యూజిలాండ్), దీప్తి శర్మ(భారత్), అష్ గార్డ్‌నర్(ఆస్ట్రేలియా), చమరి ఆటపట్టు (శ్రీలంక).

పొట్టి క్రికెట్ సంచలనం షఫాలీ మరోసారి తన మెరుపులతో ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. ఫామ్‌లేమితో ఏడాది పాటు జట్టుకు దూరమైన ఈ డాషింగ్ ఓపెనర్ ఇంగ్లండ్ పర్యటనలో మెరుపు బ్యాటింగ్‌తో బెంబేలెత్తిస్తోంది. ఈమధ్యే ముగిసిన ఐదు మ్యాచ్‌ల పొట్టి సిరీస్‌లో 158.56 స్ట్రయిక్ రేటుతో 176 రన్స్ కొట్టింది.

# క్రికెటర్ యశ్ దయాల్‌ను అరెస్టు చేయకండి

## స్టే ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు

**ప్రయాగ్‌రాజ్:** క్రికెటర్ యశ్ దయాల్‌కు ఊరట లభించింది. అతన్ని అరెస్టు చేయవద్దు అని అలహాబాద్ హైకోర్టు స్టే ఇచ్చింది. ఓ మహిళను లైంగికంగా వేధించినట్లు ఆ ఐపీఎల్ క్రికెటర్‌పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున యశ్ దయాల్ ఆడుతున్నాడు. తదుపరి విచారణ వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ విషయాన్ని అతని తరపు న్యాయవాది గౌరవ్ త్రిపాఠి పేర్కొన్నారు.

జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ క్రికెటర్ దయాల్ పిటీషన్ దాఖలు చేశాడు. 27 ఏళ్ల క్రికెటర్‌పై జూలై ఆరో తేదీన పిటీషన్ నమోదు అయ్యింది. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 69 (మోసపూరితంగా, లైంగికంగా వేధించడం) కింద కేసు బుక్ చేశారు.



పెళ్లి చేసుకుంటానని చెప్పి ఓ మహిళను శృంగారపరంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఇద్దరూ అయిదేళ్ల క్రితం కలుసుకున్నారు. కానీ దయాల్ ప్రతిసారి పెళ్లిని వాయిదా వేస్తూ వచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ క్రికెటర్ మరో అమ్మాయితో తిరుగుతున్నట్లు సదరు మహిళ ఫిర్యాదులో వెల్లడించింది. ముఖ్యమంత్రి ఆన్‌లైన్ గ్రీవియన్స్ పోర్టల్‌కు జూన్ 21వ తేదీన ఆమె ఫిర్యాదు అందింది.

# లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్..




## జూలై 20, 29 తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు

**లాస్ ఏంజిల్స్:** 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఆ మెగా ఈవెంట్‌కు చెందిన క్రికెట్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటించారు. లాస్ ఏంజిల్స్‌కు 50 కిలోమీటర్ల దూరంలో పొమినా సిటీలో ఉన్న ఫెయిర్‌గ్రౌండ్స్ స్టేడియంలో తొలి మ్యాచ్ ఆడనున్నారు. 2028, జూలై 12వ తేదీన క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభంకానున్నాయి. జూలై 20, 29వ తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు ఉంటాయని ఒలింపిక్స్ కమిటీ తెలిపింది. టీ20 ఫార్మాట్‌లో ఒలింపిక్స్ క్రికెట్ నిర్వహించనున్న విషయం తెలిసిందే.




మహిళలు, పురుషుల విభాగాల్లో మొత్తం ఆరు జట్లు క్రికెట్ మెడల్ కోసం పోటీపడనున్నాయి. మొత్తం 180 మంది క్రికెటర్లు గేమ్స్‌కు రానున్నారు. 1900 సంవత్సరంలో జరిగిన ఒలింపిక్స్‌లో చివరిసారి క్రికెట్‌ను నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ ఎప్పుడూ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు స్థానం కల్పించలేదు. జూలై 14, 21 తేదీల్లో క్రికెట్ మ్యాచ్‌లు ఉండవు. 1900లో జరిగిన క్రికెట్ టోర్నీలో కేవలం రెండు జట్లు మాత్రమే పోటీపడ్డాయి. మెడల్ కోసం బ్రిటన్, ఫ్రాన్స్ పోటీపడ్డాయి. లాస్ ఏంజిల్స్‌లో పాల్గొనే 12 జట్లలో.. ఒక్కొక్క జట్టుకు 15 మంది సభ్యులను ఎంపిక చేసే అవకాశం కల్పించారు.

# టీమిండియాకు కింగ్ చార్లెస్-3 ఆతిథ్యం..

**న్యూఢిల్లీ:** టీమిండియా మెన్స్, వుమెన్స్ జట్లు ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్నాయి. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని మెన్స్ టీమ్ ఐదు టెస్టుల సిరీస్‌ను ఆడుతున్నది. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని వుమెన్స్ టీమ్ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతున్నది. ఇంతకుముందు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను 3-2 తేడాతో ఓడించింది. రెండుజట్లకు కింగ్ చార్లెస్ ఆతిథ్యం ఇచ్చారు. లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో మంగళవారం రెండుజట్లు కింగ్ చార్లెస్-3ని కలిశాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ కింగ్ చార్లెస్‌ను కలిసి మాట్లాడడం బాగుందన్నారు.

మహ్మద్ సిరాజ్ అవుట్ అయిన విధానంపై కింగ్ ఛార్లెస్ స్పందించారని చెప్పాడు. లార్డ్స్ టెస్టులో చివరి బ్యాట్స్‌మెన్ అవుట్ అయిన తీరు దురదృష్టకరమని అన్నారని కెప్టెన్ పేర్కొన్నాడు. మ్యాచ్‌లో ఫలితం ఎలాగైనా ఉండవచ్చని ఆయనతో అన్నామని.. రాబోయే రెండు మ్యాచుల్లో మాకు అదృష్టం కలిసివస్తుందని ఆశిస్తున్నాం' అని అన్నట్లుగా గిల్ పేర్కొన్నాడు. లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్ గురించి గిల్ మాట్లాడుతూ రెండు జట్లు ఆడిన విధానం బాగుందని.. చాలా ఉత్సాహాన్ని చూపించారని తెలిపాడు. తాము అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చామని చెప్పాడు. తాము అదృష్టవంతులమని.. ఎక్కడికి వెళ్లినా అభిమానుల నుంచి మంచి మద్దతు లభిస్తుందని చెప్పుకొచ్చాడు.



లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టు చివరి రోజు సోమవారం జోఫ్రా ఆర్చర్, బెన్ స్టోక్స్ అద్భుత బౌలింగ్‌తో టీమిండియా టాప్, మిడిలార్డర్‌ను కుప్పకూల్చారు. 193 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా ఒక దశలో ఏడు వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసి దాదాపు ఓటమి అంచుకు చేరుకుంది. అయినా, భారత జట్టు చివరి వరకు పోరాడింది. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 181 బంతుల్లో 61 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ఇద్దరూ అండగా నిలిచారు. కేవలం విజయానికి 22 పరుగుల దూరంలో ఉండగా భారత జట్టు చివరి వికెట్ రూపంలో సిరాజ్ అవుట్ అవడంతో టీమిండియా పోరాటం ముగిసింది.

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ పౌరాణిక చిత్రం



ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాగవంశీ

**టాకీస్:** యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినీ కెరీర్‌లో దూసుకుపోతున్నాడు. గతేడాది దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ మరికొన్ని రోజుల్లో వార్ 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లోనూ తన సత్తా చాటనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగస్టు 15న విడుదల కానుండగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్-టైనర్ ఒకటి చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. దీనికోసం ఎన్టీఆర్ బరువు కూడా చాలా తగ్గాడు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మైథాలజికల్ మూవీగా రానున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించబోతున్నాడు. సుబ్రహ్మణ్య స్వామి కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ విషయాల గురించి పంచుకున్నాడు నాగవంశీ. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమా లాంఛింగ్‌తో పాటు శరవేగంగా షూటింగ్ ఉంటుంది. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మొదలవుతుందని తెలిపాడు. త్రివిక్రమ్- ఎన్టీఆర్ సినిమా ప్రకటించడానికి భారీ స్థాయిలో ప్లాన్ చేశాం. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నాను. 'రామాయణ'ను ప్రకటించిన తర్వాత దేశమంతా దాని గురించి మాట్లాడుకుంది. దానికంటే భారీగా మా సినిమాను ప్రకటించాలని కొన్ని రోజులు ఆపాం. ఇప్పుడు ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాత దీని పనులు మొదలవుతాయని నాగవంశీ చెప్పారు. ఇక విజయ్ దేవరకొండను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తారో కూడా తెలియదని నాగవంశీ అన్నారు. ఆయన ప్రస్తుతం తన సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేక పోతున్నాయని బాధ పడుతున్నట్లు చెప్పారు. ఆయన ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.

# చిత్ర పరిశ్రమపై సెటైరికల్ మూవీ ఫంకీ






**టాకీస్:** విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫంకీ' సినిమా గురించి కీలక విషయాలను వెల్లడించారు నిర్మాత నాగవంశీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుందని ఇందులో విశ్వక్ దర్శకుడి పాత్రలో కనిపించబో తున్నారని విశ్వక్ తెలిపాడు. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కిం చిన కేవీ అనుదీప్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాలో తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుండగా.. ప్రస్తుతం ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నా మని నాగవంశీ తెలిపాడు. అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని నాగవంశీ అన్నా రు. ఈ సినిమా విశ్వక్ సేన్ కెరీర్‌కు, అలాగే దర్శకుడు కేవీ అనుదీప్‌కు చాలా ముఖ్యమైన చిత్రం గా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# హరిహర వీరమల్లు పార్ట్-2 మరింత పవర్ ఫుల్

## ప్రమోషన్లలో పాల్గొంటున్న నిధి అగర్వాల్



**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రం 'హరి హర వీరమల్లు'జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడింది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్, 'హరి హర వీరమల్లు' తో పాటు- పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రూపొందించాలనుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉ ండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది. నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పుడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో పార్ట్ 1 హిట్ అయితేనే పార్ట్ 2 పై క్లారిటీ- వచ్చే అవకాశం ఉంది.ఏఎం రత్నం నిర్మాణంలో, క్రిష్ మరియు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.

# రామాయణ బడ్జెట్ 4000 కోట్లు

## సంచలన వివరాలు వెల్లడించిన నిర్మాత

**టాకీస్:** బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు- చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా



భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినప్పుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్ మల్హోత్రా. 'రామాయణ' ప్రాజెక్ట్‌తో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందన్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా బడ్జెట్‌పై ఎన్నో ఊహాగానాలు వచ్చాయి. రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తర్వాత రూ.1600

ఉందన్నారు. మేం ఈ సినిమా కోసం నిధులు సమకూర్చుకుంటున్నాం. ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఏడు సంవత్సరాల క్రితమే మేం దీని పనులు ప్రారంభించాం. కొవిడ్ తర్వాత దీన్ని ప్రారంభించినప్పుడు ప్రజలు నన్ను పిచ్చివాడిని అనుకున్నారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను

కోట్లని.. మొదటిభాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు వాటన్నిటికీ చెక్ పెడుతూ నిర్మాతే అధికారికంగా దీని బడ్జెట్‌ను రివీల్ చేయడం వైరల్‌గా మారింది. ఇక ఇందులో ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.

# నాని మూవీ కోసం అంత పెద్ద రిస్కా..

## అడ్డంకులు ఉన్నా ఇష్టపడి చేస్తున్న నటి కయాదు లోహర్



**టాకీస్:** నేచురల్ స్టార్ నాని ఒకవైపు హీరోగా, మరోవైపు నిర్మాతగా వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్న విషయం తెలిసిందే. ఆయన తాజాగా దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్యారడైజ్ అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ చూసి ఫ్యాన్స్ భారీ అంచనాలు పెంచుకున్నారు. ఇటీవలే 'హిట్ 3'తో మంచి విజయాన్ని అందుకున్న నాని ప్యారడైజ్ చిత్రాన్ని శరవేగంగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ఇది విన్న నెటిజన్స్ కొందరు ఆమె తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసిస్తుంటే , మరి కొందరు మాత్రం విమర్శలు గుప్పిస్తున్నారు.

'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సినిమాతో యువతరాన్ని ఆకట్టుకున్న అందాల నటి కయాదు లోహర్ ఇప్పుడు నాని చిత్రంలో ఛాన్స్ దక్కించుకుందని అంటున్నారు. ఈ అస్సాం బ్యూటీ ఇప్పటికే కన్నడ, మలయాళ, మరాఠీ చిత్రాల్లో తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. తెలుగులో ఆమె నటించిన తొలి చిత్రం 'అల్లూరి' (శ్రీవిష్ణుతో కలిసి నటించిన చిత్రం) ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, టాలీవుడ్ మాత్రం ఆమెకు అడపాదడపా అవకాశాలు వస్తూనే ఉన్నాయి.. తెలుగులో విశ్వక్ సేన్ హీరోగా రూపొందుతున్న ఫంకీలో కూడా ఛాన్స్ దక్కించుకుంది. ఇక నాని-% శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ప్యారడైజ్' చిత్రంలో వేశ్య పాత్ర పోషిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

చిత్రంలో ఈ భామ సెక్స్ వర్కర్ పాత్ర పోషిస్తుందని, ఇందులో స్కిన్ షోతో పాటు బోల్డ్‌గా కనిపించాల్సి ఉంటుందట. అయిన కూడా ఇష్టపడి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. ఆమె పాత్ర సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని టాక్. ఇక ఇప్పటికే ఈ భామ సెట్‌లో అడుగుపెట్టిందని, పలు కీలక సన్నివేశాలు కూడా చిత్రీకరిస్తున్నారని సమాచారం.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.